క్లుప్తంగా

దొండపూడిలో భక్తాంజనేయ తీర్థం



స్వామి వారిని దర్శించుకుంటున్న భక్తులు

రావికమతం : మండలంలో దొండపూడి గ్రామంలో శ్రీ భక్తాంజనేయ స్వామి తీర్థ మహోత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్వామి వారిని దర్శించుకునేందుకు కొత్తకోట, మత్స్యవానిపాలెం, కిత్తంపేట తదితర గ్రామాల నుంచి భక్తులు భారీగా తరలి వచ్చారు. ఆలయ ప్రాంగణంలో హరి భజనలు, కోలాటం, పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

చౌడువాడలో పారిశుధ్య పనులు



చౌడువాడలో మంచినీటి సంప్ క్లీనింగ్‌ని పరిశీలిస్తున్న ఎంపీడీవో సాంబశివరావు

కె.కోటపాడు : ప్రజలకు మంచి ఆరోగ్యం కల్పనలో భాగంగా పారిశుధ్యం మెరుగుకు పంచాయతీలు ప్రాధాన్యం ఇస్తున్నట్టు ఎంపీడీవో సాంబశివరావు అన్నారు. చౌడువాడ గ్రామంలో మంగళవారం పారిశుధ్య సిబ్బంది చేపడుతున్న పనులను ఆయన పరిశీలించారు. ప్రజలు తడి, పొడి చెత్తను క్లాప్‌మిత్రలకు, పారిశుధ్య సిబ్బందికి వేరువేరుగా అందించాలని సూచించారు. ప్రజలకు తాగునీరందించే మంచినీటి సంప్‌ను నిర్దిష్ట సమయాల్లో క్లీనింగ్‌తో పాటు క్లోరినేషన్‌ను చేపట్టాలని సిబ్బందికి ఎంపీడీవో సాంబశివరావు సూచించారు. పంచాయతీ కార్యదర్శి సురేష్ పాల్గొన్నారు.

సోంపురం బందలు గ్రామానికి విద్యుత్ వెలుగులు

రావికమతం: చీమలపాడు పంచాయతీ సోంపురం బంధలు గిరిజన గ్రామానికి ఇప్పటి వరకు కరెంటు లేక గిరిజనులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్య పై సీపీఎం ఆధ్వర్యంలో పలుమార్లు ఆందోళనలు చేశారు. విద్యుత్ అధికారులు స్పందించి సోంపురం గ్రామానికి విద్యుత్ ఏర్పాటు చేశారు. దీంతో గిరిజనులు ఆనందం వ్యక్తం చేశారు. విద్యుత్ అధికారులకు సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు గోవిందరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

270 మందికి ఉచిత వైద్య పరీక్షలు



వైద్యశిబిరం ప్రారంభిస్తున్న సర్పంచ్ కళావతి, భారత నిర్మాణ సేవా ట్రస్టు సభ్యులు

మాడుగుల: స్థానిక పాల కేంద్రం వద్ద భారత నిర్మాన సేన ఆధ్వర్యంలో నిర్వ హించిన ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన వచ్చింది . ఈ వైద్య శిబిరంలో 270 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 60 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఇండస్ ఆసుపత్రి వైద్యాధికారులు నరసింహారెడ్డి,గంగరాజు, సౌజన్య, వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎడ్ల కళావతి, మాజీ సర్పంచ్ దంగేటి సూర్యారావు,శ్రీనాదు శ్రీనువాసరావు, పుప్పాల అప్పలరాజు, పెట్టా గంగయ్య ఇండస్ ఆసుపత్రి మేనేజర్ నాయుడు, భారత నిర్మాణ సేవాట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

వివాదంలో గల భూమిపై ఆర్డీవో విచారణ



పనసలపాడులో భూ సమస్య తెలుసుకొంటున్న ఆర్డీవో రమణ

రోలుగుంట : మండలంలో పనసలపాడు రెవెన్యూ పరిధిలో భూ సమస్యపై అందిన ఫిర్యాదుపై నర్సీపట్నం ఆర్డీవో వి.వి.రమణ స్పందించారు. తహసీల్దార్ నాగమ్మతో కలిసి మంగళవారం సాయంత్రం ఆ భూమి వద్దకు వెళ్లారు. ఈ రెవిన్యూలో 8/1,6/1,6/9 మూడు సర్వే నంబర్లకు చెందిన 12 ఎకరాలు ట్రైబల్ భూమిని నాన్‌ట్రైబల్‌కి విక్రయాలు చేసినట్టు హ్యూమన్ రైట్స్ కమిషనర్‌కు ఫిర్యాదు వెళ్లింది. దీని విచారణ బాధ్యతలను కమిషనర్ ఆర్డీవోకి అప్పగించడంతో ఆర్డీవో అక్కడకు వెళ్లి విచారణ జరిపారు. సర్వే రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ సమస్యకు సంబంధించి విచారణ చేసి హ్యూమన్ రైట్స్ కమిషనర్‌కు నివేదిక అందిస్తామన్నారు.

నిరుద్యోగ భృతి ఊసే లేదు



దేవరాపల్లి : ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం కూటమి సర్కార్ నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించాలి. లేకుంటే నిరుద్యోగులందరికీ నెలకు రూ. 3వేలు నిరుద్యోగ భృతి అందించాలి. ఒక పక్క ఉద్యోగం లేక, మరో పక్క కనీసం నిరుద్యోగ భృతి అందించక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. అధికారంలోకి వచ్చి సుమారు పది నెలలు కావస్తున్నా నిరుద్యోగ భృతి ఊసెత్తక పోవడం దారుణం. నిరుద్యోగ యువతని మోసగిస్తే ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదు. –మండల సాయిలత, నిరుద్యోగి, సీతంపేట

ఫీజు రీయింబర్స్‌మెంట్ రాక ఇబ్బందులు



కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఫీజు రీయింబర్సమెంట్ లేక ఇబ్బందులు పడుతున్నాం. ఎన్నికల ముందు చంద్రబాబు విద్యార్థుల ఫీజు రియింబర్స్‌మెంట్ ఇస్తానని హామీ ఇచ్చినా నేటికీ ఇవ్వలేదు. దీని వల్ల నిరుపేద విద్యార్థులు ఫీజులు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది.

రాయపురెడ్డి చరణ్, ఇంటర్ సెకండ్ ఇయర్ (గొలుగొండ)

నిరుద్యోగ భృతిపై మాయమాటలే..



అధికారంలోకి రాకముందు సూపర్ సిక్స్ పథకాలు పేరుతో నిరుద్యోగులకు నెలకు రూ.3వేలు అందజేస్తామని ఎన్నికల ముందు నమ్మబలికారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది మాసాలు కావస్తున్నా సరే యువతకు 20 లక్షల ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, లేదా నెలకు రూ. 3వేలు నిరుద్యోగ భృతి అందజేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు.. కానీ అమలు చేయలేదు. రాష్ట్రంలో నిరుద్యోగులను మోసం చేశారు.

–మైచర్ల కుమార్ స్వామి, నిరుద్యోగ విద్యార్థి, అర్జునగిరి (చీడికాడ)

యువత పోరు విజయవంతం చేద్దాం

మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు



మాడుగులలో యువతపోరు వాల్‌పోస్టర్లు విడుదల చేస్తున్న మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు తదితరులు

మాడుగుల : వైఎస్సార్‌సీపీ అధినేత , మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో అనకాపల్లిలో బుధవారం జరగనున్న యువతపోరు కార్యక్రమం విజయవంతం చేయడానికి, నియోజకవర్గం నలుమూలల నుంచి పార్టీ శ్రేణులు తరలిరావాలని మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు కోరారు. బుధవారం మాడుగుల వచ్చిన ఆయన యువత పోరు వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి యువతకు ఇచ్చిన హామీలు అమలు చేయక పోవడంతో పాటు నిరుద్యోగ భృతి, ఫీజు రీయింబర్స్‌మెంట్, చెల్లించకపోవడం, గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో మంజూరై నిర్మాణంలో ఉన్న మెడికల్ కళాశాలలు ప్రయివేటీకరణ వంటి అంశాలపై బుధవారం ఉదయం అనకాపల్లిలో యువత తరపున జిల్లా కలెక్టరు కార్యాలయంలో వినతిపత్రం అందజేసే కార్యక్రమానికి నియోజకరవర్గంలో గల పార్టీ శ్రేణులు, అభిమానులు ఉదయం 9 గంటలకు అనకాపల్లి చేరుకుని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండలపార్టీ అధ్యక్షుడు వేమవరపు రామధర్మజ, సర్పంచ్ ఎడ్ల కళావతి, జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు శ్రీనాదు శ్రీనివాసరావు, ఎంపీటీసీ పొలిమేర విజయలక్ష్మి, కోఆప్షన్ మెంబరు షేక్ ఉన్నీషా, పార్టీ నాయకులు ఎడ్ల హేమంత్ కుమార్, కుక్కర శ్రీధర్, జవ్వాది వరహాలు, సయ్యపురెడ్డి సత్తిబాబు, సీలామంతుల వాసు పాల్గొన్నారు.

'యువత పోరు'కు తరలిరండి...

మాజీ ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్

నర్సీపట్నం : జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద బుధవారం నిర్వహించనున్న యువత పోరుబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ పేద పిల్లలు ఉన్నత చదువులు చదవకుండా కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గణేష్

దివంగత మహానేత వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానాన్ని ప్రవేశపెడితే..ఆయన తనయుడు జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో విద్యాదీవెన, వసతి దీవెన, అమ్మ ఒడి లాంటి పథకాలతో ఉన్న చదువులు చదువుకునేందుకు భరోసా కల్పించారన్నారు. కూటమి ప్రభుత్వం ఫీజులు చెల్లించకపోవడంతో విద్యార్థులు చదువు మానేయాల్సిన దుస్థితి నెలకొందన్నారు. సత్వరమే ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ పోరు కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుండి పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు.

నేడు పార్టీ ఆవిర్భావ దినోత్సవం

పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని నియోజకవర్గ కేంద్రమైన నర్సీపట్నం పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించడం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ తెలిపారు. ఉదయం 8 గంటలకు పార్టీ నాయకులు విధిగా హాజరు కావాలన్నారు. పార్టీ జెండా ఆవిష్కరణ అనంతరం పోరు కార్యక్రమానికి తరలివెళ్లడం జరుగుతుందన్నారు.

వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవానికి ఏర్పాట్లు



వేమవరపు రామధర్మజ

మాడుగుల : నియోజకవర్గ కేంద్రం మాడుగులలో బుధవారం వైఎస్సార్‌సీపీ అవిర్భావ దిన వేడుకలు మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు ఆధ్వర్యంలో జరగనున్నాయని, మండల పార్టీ అధ్యక్షుడు వేమవరపు రామధర్మజ అన్నారు. మండలంలో గల 29 పంచాయతీల నుంచి వైఎస్సార్‌సీపీ నాయకులు, పార్టీ ఎంపీటీసీలు, పార్టీ శ్రేణులు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్థాయి నాయకులు, మాజీ పీఏసీఎస్ అధ్యక్షులు, పార్టీ అభిమానులు విధిగా ఉదయం 8 గంటలకు మాడుగుల చేరుకుని వేడుకలు విజయవంతం చేయాలని రామధర్మజ కోరారు.

నేడు యువత పోరు ర్యాలీ

రోలుగుంట : వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో బుధవారం చేపట్టనున్న ఫీజు పోరుబాట విజయవంతం చేయాలని ఎంపీపీ యర్రంశెట్టి శ్రీనివాసరావు కోరారు. అనకాపల్లి పార్టీ కార్యాలయం నుంచి కలెక్టర్ కార్యాలయం వరకూ బుధవారం ఉదయం 9 గంటలకు ర్యాలీ నిర్వహిస్తామన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో జిల్లాలో గల ఏడు నియోజకవర్గాల సమన్వయకర్తల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జరగనున్న ఈ ర్యాలీలో మండలం నుంచి మన పార్టీ జెడ్పీటీసీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు మండల అనుబంధ విభాగాల అధ్యక్షులు, కార్యకర్తలు, అలాగే వైఎస్సార్‌సీపీ కుటుంబ సభ్యులు పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

యువత పోరుకు తరలిరండి

బుచ్చెయ్యపేట : నిరుద్యోగులకు యువత కోసం ఈ నెల 12వ తేదీన అనకాపల్లిలో చేపట్టిన యువత పోరు నిరసన కార్యక్రమానికి బుచ్చెయ్యపేట మండలం నుండి అధిక సంఖ్యలో నిరుద్యోగులు, తల్లిదండ్రులు హాజరుకావాలని మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కె.అచ్చింనాయుడు, జెడ్పీటీసీ దొండా రాంబాబు పిలుపు నిచ్చారు. అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఉదయం 10 గంటలకు యువతపోరు నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.

నేడు కె.కోటపాడులో వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం



ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్

కె.కోటపాడు : మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించనున్నట్టు మండల పార్టీ అధ్యక్షుడు, ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్ తెలిపారు. ఉదయం 9 గంటలకు పార్టీ జెండా ఆవిష్కరణతో పాటు దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహనికి పూలమాలను వేసే కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధ్యక్షుడు వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు అనకాపల్లిలో పార్టీ జిల్లా అధ్యక్షుడు బూడి ముత్యాలనాయుడు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యువత పోరు కార్యక్రమంలో పాల్గొనేందుకు పార్టీ మద్దతుదారులైన సర్పంచ్, ఎంపీటీసీ, నాయకులు హాజరుకావాలని కోరారు.

నేడు వరహాపురంలో...

చీడికాడ: వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బుధవారం ఉదయం 8 గంటలుకు వరహాపురం గ్రామంలో నిర్వహించనున్నట్టు మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు గొల్లవిల్లి రాజుబాబు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలో గల పార్టీ కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, అభిమానులు హాజరు కావాలని కోరారు. అనంతరం పార్టీ ఆదేశాల మేరకు అనకాపల్లి కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే యువత పోరు బాట కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు.

ఎం.కోడూరు లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో పూజలు

మాడుగుల రూరల్ : ఎం. కోడూరు గ్రామంలో గల శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న వార్సిక కల్యాణోత్సవాలను పురస్కరించుకుని, ఉదయం పూజలు అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం ఆలయంలో సదస్యం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ధర్మిశెట్టి కొండలరావు అమ్మాజీ దంపతులు ఆధ్వర్యంలో నిర్వహించారు. కల్యాణోత్సవాల సందర్భంగా గ్రామంలో విద్యుద్దీపాలంకరణ చేశారు. బుధవారం పూజలు, అభిషేకాలు, సాయంత్రం తోట ఉత్సవం నిర్వహిస్తున్నట్టు ఆలయ కమిటీ వారు తెలిపారు.

ఘనంగా వడ్డాది వెంకన్న కల్యాణోత్సవం



వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే రాజు

బుచ్చెయ్యపేట : వేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాల్లో భాగంగా రెండో రోజు మంగళవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం అర్ధరాత్రి వరకు వడ్డాది పురవీధుల్లో కోలాటాలు నడుమ వేంకటేశ్వరస్వామి, శ్రీదేవి, భూదేవి ఉత్సవ విగ్రహాలను ఊరేగించి తిరువీధి ఉత్సవం నిర్వహించారు. మంగళవారం తెల్లవారుజాము వరకు వేదపండితుల సమక్షంలో శాస్త్రోక్తంగా వేంకటేశ్వరస్వామి కల్యాణాన్ని వేలాది మంది భక్తుల సమక్షంలో వేడుకగా నిర్వహించారు. ఉదయం నుండి రాత్రి వరకు పలు గ్రామాల నుండి భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించికుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్ రాజు మండల నాయకులతో కలిసి వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. గతంలో వాగ్దానం చేసినట్టే వడ్డాదిలో వేంకటేశ్వరస్వామికి కల్యాణమండపాన్ని నిర్మిస్తానని, గోవాడ సుగర్ ఫ్యాక్టరీని అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్ రాజు హామీ ఇచ్చారు. దీంతో పలువురు గతంలో ఆయన ఎమ్మెల్యేగా ఉన్న హయాంలోనే కల్యాణ మండపాన్ని కడతానని చెప్పి శిలాఫలకం వేసి తరవాత ముఖం చాటేశారని చర్చించుకున్నారు.

పలు గ్రామాల్లో ఆంజనేయస్వామి తీర్థాలు



ప్రత్యేక అలంకరణలో అభయాంజనేయ స్వామి

మాడుగుల రూరల్: వీరనారాయణం గ్రామంలో అభయాంజనేయ స్వామి తీర్థం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి ఎడ్ల పరుగు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. రాత్రికి సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

జి.అగ్రహారంలో పోలమాంబ పండగ

జి. అగ్రహారం గ్రామ ఆరాధ్య దైవం అయిన పోలమాంబ అమ్మవారి పండగ మంగళవారం నిర్వహించారు. అమ్మవారికి ఉదయం నుంచి పూజలు నిర్వహించి, మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా రాత్రికి సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.



వాకపల్లిలో అభయ ఆంజనేయ స్వామిని దర్శించుకుంటున్న భక్తులు

దేవరాపల్లి : వాకపల్లిలో అభయ ఆంజనేయస్వామి తీర్థ మహోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. అభయాంజనేయ స్వామిని అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి దర్శించుకొని పూజలు చేశారు. ఆలయ ఆవరణలో భారీగా అన్న సమారాధన జరిపారు. అనంతరం గుర్రాల పరుగు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. మహిళల కోలాటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రాత్రికి పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఆలయ ధర్మకర్త పెనగంటి సింహాచలంనాయుడు తదితర నాయకులు స్వామి వారిని దర్శించుకుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

విజయవాడ ధర్నాకు తరలి వెళ్లిన వెలుగు వీవోఏలు

మాడుగుల రూరల్ : వెలుగులో పనిచేస్తున్న వీఓఎలు తమ న్యాయపరమైన కోర్కెలు సాధన కోసం మంగళవారం విజయవాడలో జరిగిన ధర్నాకు మండలం నుంచి వీఓఏలు తరలి వెళ్లారు. మూడేళ్ల కాలపరిమితి జీవోను రద్దు చేయాలని, ఆన్‌లైన్‌లో పలు వస్తువులను స్వయం సహాయక సంఘాల ద్వారా కొనుగోలు చేయాలని, వాటిని వీవోఏపై బలవంతంగా రుద్ద కూడదని డిమాండ్ చేస్తున్నారు. జిల్లా యూనియన్ ఉపాధ్యక్షుడు సుంకర శ్రీనువాసరావు, మండల యూనియన్ అధ్యక్షులు గంగాభవానీ, కార్యదర్శి ఉమాశంకర్‌తో పాటు మండలం నుంచి 50 మంది వీవోఏలు తరలి వెళ్లారు.

బోర్లకు మరమ్మతులు



గొప్పూరులో మంచినీటి మోటారుకు మరమ్మతులు చేస్తున్న దృశ్యం

మాడుగుల రూరల్ : మండలంలో శంకరం పంచాయతీ శివారు గిరిజన గ్రామాల్లో తాగునీటి సమస్యకు సంబంధించిన వార్తకు అధికారులు స్పందించారు. గిరిజన గ్రామాల్లో దాహం దాహం అన్న వార్త సాక్షిలో మంగళవారం ప్రచురితమైంది. ఈ పంచాయతీ పరిధిలో గల గొప్పూరు, తాడివలస గ్రామాలను మంగళవారం ఎంపీడీవో కొంకి అప్పారావు, మండల గ్రామీణ మంచినీటి సరఫరా విభాగం ఏఈ నాగమల్లేశ్వరి ఈ రెండు గ్రామాలను సందర్శించి గ్రామాల్లో వున్న తాగునీటి సమస్య గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు.

గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కృషి



రాజంపేట గ్రామంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్ శోలం రమేష్

మాడుగుల రూరల్ : గిరిజన గ్రామాల అభివృద్ధికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందని, జిల్లా వైఎస్సార్‌సీపీ ఎస్‌టీ సెల్ అధ్యక్షుడు, శంకరం గ్రామ సర్పంచ్ శోలం రమేష్ పేర్కొన్నారు. శంకరం గ్రామ పంచాయతీ శివారు రాజంపేట గ్రామంలో ఉపాధి నిధులతో ప్రారంభించిన సీసీ రోడ్డు పనులను మంగళవారం ఆయన ప్రారంభించారు. వెలగలపాడు, రాజంపేట, రెండు గ్రామాల్లో రూ.10 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులు చేపట్టామన్నారు. మాజీ డిప్యూటీ సీఎం, జిల్లా పార్టీ అధ్యక్షుడు బూడి ముత్యాలునాయుడు కృషితో మండలంలో గిరిజన పంచాయతీల్లో గల శివారు గిరిజన గ్రామాలను అనుసంధానం చేస్తూ రహదారులు నిర్మించిన ఘనత గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి దక్కిందన్నారు. ఎంపీటీసీ నిధులతో రాయిపాలెం గ్రామంలో 150 మీటర్ల పొడవునా సీసీ రోడ్డు నిర్మించామన్నారు.

ఘనంగా గంగమ్మ పండగ



అమ్మవారిని దర్శించుకుంటున్న మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

మాడుగుల : స్థానిక కొబ్బరితోట వీధిలో వెలసిన కోనవారి కుటుంబీకుల ఇలవేల్పు గంగమ్మ తల్లి ఘనమైన చరిత్ర ఉన్న అమ్మవారని మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. మంగళవారం గంగమ్మ పండగలో అమ్మవారిని దర్శించుకున్నారు. 'అంతకుముందు ఆలయ ప్రాంగణంలో భారీ అన్న సమారాధన నిర్వహించారు. మాజీ ఎంపీపీ, వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షుడు వేమవరపు రామధర్మజ, సర్పంచ్ ఎడ్ల కళావతి, ఎంపీటీసీ పొలిమేర విజయలక్ష్మి, సర్పంచ్ కళావతి, హేమంత్, కుక్కర శ్రీధర్, హేమంత్, కుమార్, కోఆప్షన్ మెంబరు, షేక్ ఉన్నీ షా పాల్గొన్నారు.

పోలిపల్లెమ్మను దర్శించుకున్న బూడి

కె.కోటపాడు : మేడిచర్ల గ్రామస్తులు గ్రామ దేవత పోలిపిల్లమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవాన్ని మంగళవారం ఘనంగా జరిపారు. ఉదయం నుండి అమ్మవారి ఆలయంలో పూజలను నిర్వహించారు. మహిళలు అమ్మవారి పసుపు, కుంకుమ, చీరలను సమర్పించి మొక్కులను చెల్లించుకున్నారు. అమ్మవారిని మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు దర్శించుకొని పూజలను జరిపారు. పోలిపిల్లమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో బూడి ముత్యాలనాయుడు సూచనల మేరకు ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్ మంజూరు చేసిన నిధులతో నిర్మాణం చేపట్టిన బోరు ప్రాంతాన్ని పరిశీలించారు.



ఆలయ ప్రాంగణంలో బోరు నిర్మాణం జరిపిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న మాజీ డిప్యూటీ సీఎం

భక్తిశ్రద్ధలతో కాత్యాయిని పూజలు



దుర్గా మల్లేశ్వరస్వామి ఆలయంలో కాత్యాయిని పూజల్లో పాల్గొన్న భక్తులు

నాతవరం : మండలంలో మర్రిపాలెం పంచాయతీ శివారు సిద్ధిపట్నం గ్రామంలో శ్రీదుర్గా మల్లేశ్వరి స్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. వేదపండితులు శ్రీమూర్తి శర్మ శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో శ్రీదుర్గా మల్లేశ్వరస్వామికి, ఆంజనేయస్వామికి ఉదయం నుంచి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. తర్వాత ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంలో కాత్యాయిని పూజలు నిర్వహించారు. ఈ పూజలకు వివాహం కావలసిన వారు, నిరుద్యోగులు, వ్యాపారులు హాజరయ్యారు. భక్తులందరికీ ఉచితంగా తీర్థ ప్రసాదాలు ఆలయ కమిటీ ఏర్పాటు చేసింది. కార్యక్రమానికి మండలంలో మాదంపూడి, నాతవరం, మర్రిపాలెం, వెన్నలపాలెం, మొక్లాంగులపాలెం, బాపన్నపేట, వలసంపేట, సిద్ధిపట్నం తదితర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేశారు.

ఎ.కొత్తపల్లిలో రూ.4 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం



రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మి, జెడ్పీటీసీ సత్యం

దేవరాపల్లి : మండలంలోని ఎ.కొత్తపల్లిలో గ్రామ సచివాలయ ప్రాంగణం, సంతబయలు ప్రాంగణంలో సీసీ రోడ్లు నిర్మాణ పనులను స్థానిక ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మి, జెడ్పీటీసీ కర్రి సత్యం మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎ.కొత్తపల్లిలో స్థానిక సర్పంచ్ చింతల సత్య వెంకటరమణ ఆధ్వర్యంలో మంగళవారం పూజలు చేసి సీసీ రోడ్లు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. మండల పరిషత్ 15 ఆర్థిక సంఘం నిధుల నుంచి మంజూరైన రూ.4 లక్షల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్టు ఎంపీపీ బుల్లిలక్ష్మి ఈ సందర్భంగా తెలిపారు. రోడ్లు నిర్మాణం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సరువునాయుడు, పంచాయతీ కార్యదర్శి ఉదయ్ భాస్కర్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ సతీష్, పంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై దృష్టి పెట్టండి

బుచ్చెయ్యపేట : రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన ప్రజా సమస్యలు పరిష్కారంపై సిబ్బంది దృష్టి సారించాలని ఆర్డీవో షేక్ ఆయిషా తెలిపారు. మంగళవారం ఆమె తహసీల్దార్ కార్యాలయంలో రెవిన్యూ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. గతంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులు ద్వారా వచ్చిన రైతులు, ప్రజా సమస్యల అందించిన దరఖాస్తులు ఎక్కువగా పెండింగ్ ఉండడంపై ఆమె రెవెన్యూ సిబ్బందిపై ఆగ్రహం చెందారు. వాటిని వెంటనే పరిష్కారం చూపాలని తహసీల్దార్ లక్ష్మి, డీటీ మురళీధర్, రెవెన్యూ సిబ్బందికి సూచించారు.

టెన్త్ విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ



పరీక్ష సామగ్రితో విద్యార్థులు

దేవరాపల్లి : కాశీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రిని దారపురెడ్డి సన్యాసినాయుడు వితరణ చేశారు. ఈ మేరకు స్థానిక హైస్కూల్ హెచ్ఎం సుందరి, ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా ఉపాధ్యక్షుడు కొరుప్రోలు శ్రీను చేతుల మీదుగా మంగళవారం వాటిని విద్యార్థులకు పంపిణీ చేశారు.